షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

1st Year Happy Work Anniversary.

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 350 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 20 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 350 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 20 December 2025 PAGES : 8 PRICE : 3/-


## గ్రీన్‌కార్డ్ లాటరీ ప్రోగ్రామ్‌ను నిలిపేసిన ట్రంప్.. కాల్పుల ఘటన ఎఫెక్ట్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 19)

గ్రీన్‌కార్డ్ లాటరీ ప్రోగ్రామ్‌ను నిలిపివేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల అగ్రరాజ్యంలో బ్రౌన్ యూనివర్సిటీలో కాల్పుల ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఆ కాల్పుల్లో ఇద్దరు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. పోర్చుగీస్ జాతీయుడైన నిందితుడు అమెరికాలోకి ప్రవేశించడానికి ఈ లాటరీ విధానం కారణమైందని ట్రంప్ యంత్రాంగం భావిస్తోంది. ఈ మేరకు హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోయెమ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ ప్రోగ్రామ్‌ను నిలిపివేయాలని యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్‌ను ఆదేశించారు. "ఇలాంటి దారుణమైన వ్యక్తులను -మిగతా 2లో

## వాయుసేనను కొనియాడిన రాజ్‌నాథ్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 19)

ఆపరేషన్ సిందూర్ భారత సైనిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం పేర్కొన్నారు. పాకిస్థాన్‌లోని పలు ఉగ్ర స్థావరాలపై దాడి అనంతరం పాక్ బాధ్యతారహితంగా స్పందించిందని, అందుకు భారత వాయుసేన దీటుగా సమాధానం ఇచ్చిందని ఆయన అన్నారు. వాయుసేన అత్యున్నత స్థాయి కమాండర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ మాటలన్నారు. భారత వాయుసేన సాంకేతికంగా ముందంజలో ఉందని.. ఆత్మస్థైర్యం, వ్యూహాత్మకతల్లో అగ్రభాగాన నిలిచిందని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడంలో వాయుసేన చూపిన కచ్చితత్వాన్ని, వేగాన్ని కొనియాడారు. శత్రువుల బలాలు-బలహీనతలపై అవగాహన ఉండటం విజయ సాధనకు బాటలు వేస్తుందన్నారు. త్రివిధ దళాల సమన్వయానికి ఆపరేషన్ సిందూర్ ఉదాహరణగా నిలిచిందన్నారు.



## దిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన.. కేంద్ర మంత్రులతో భేటీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 19)

ఏపీ సీఎం చంద్రబాబు దిల్లీ పర్యటన కొనసాగుతోంది. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సీఆర్ పాటిల్‌తో సీఎం సమావేశమయ్యారు. తొలుత కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమై పోలవరం సహా రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు, వివిధ పథకాలకు నిధుల విడుదలపై ఆయన చర్చించారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు.రాష్ట్రానికి నీటి భద్రత అత్యంత కీలక అంశమని.. రాష్ట్రంలో సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలోఉంచుకుని కేంద్రం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. -మిగతా 2లో

# భూముల లిటిగెంట్లపై పీడీ చట్టం



- వచ్చే భేటీలో భూ సమస్యలే తొలి ఎజెండా
- పట్టాదారు పాసుపుస్తకాలు కొరియర్‌లో పంపాలి
- కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశాలు
- ఉత్తరాంధ్రలో రాజకీయ నేతల జోక్యం పెరిగిందన్న పవన్
- కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతున్న చంద్రబాబు. పక్కన సీఎస్ విజయానంద్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 19)

'భూ వివాదాల్లో కొందరు కావాలనే వివాదాలు సృష్టిస్తున్నారు. చిక్కులు పెంచుతున్నారు. వారిపై అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించి, జైల్లో వేస్తాం' అని ముఖ్యమంతి చంద్రబాబు హెచ్చరించారు. సచివాలయంలో గురువారం కలెక్టర్ల సదస్సులో.. రెవెన్యూ శాఖపై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడుతూ '22ఏలో పెట్టిన భూముల సమస్యలన్నీ త్వరగా తేల్చాలి. కొన్ని ఇళ్లు కూడా 22ఏలో ఉన్నాయి. వాటిపై ఇళ్లల్లో ఉన్నవారికి హక్కులు కల్పించాలి. పట్టాదారు పాసుపుస్తకాలు కొరియర్ ద్వారా ఇళ్లకు పంపితే, ఆలస్యాన్ని నివారించొచ్చు. తర్వాత రిజిస్ట్రేషన్ల డాక్యుమెంట్లు కూడా కొరియర్‌లో పంపే అంశం పరిశీలించాలి. మళ్లీ వాళ్లు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి రాకుండా చేయొచ్చు' అని సూచించారు. ఈ చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, 'విశాఖ, అనకాపల్లి, విజయనగరం తదితర ఉత్తరాంధ్ర జిల్లాల్లో భూకబ్జాల్లో రాజకీయ నాయకుల జోక్యంపై ఫిర్యాదులు వచ్చాయి. వారితో సంబంధం లేకుండా సమస్యలు పరిష్కరించేలా చూడాలి' అని పేర్కొన్నారు. సీఎం స్పందిస్తూ 'కలెక్టర్లు, ఎస్పీలు ఏ రాజకీయ నాయకుడి ప్రమేయాన్నీ అంగీకరించొద్దు. రికార్డుల ప్రకారమే వెళ్లాలి. ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టే ప్రసక్తి లేదు'ని స్పష్టంచేశారు. రికార్డుల డిజిటలీకరణ అవసరాన్ని మంత్రి మనోహర్ ప్రస్తావించారు.

**జాయింట్ ఎల్పీఎంలపై జేసీలతో పరిశీలన :** భూరికార్డులు, రిజిస్ట్రేషన్లు, ఆస్తి పత్రాలన్నీ డిజిటలైజ్ చేస్తున్నాం. కీలక డాక్యుమెంట్లన్నీ క్లౌడ్‌లో పెడతాం. లింక్ డాక్యుమెంట్లు డేటా వేర్‌హౌసింగ్‌లో పెడుతున్నాం. రాష్ట్రంలో 2019-24 మధ్య అప్పటి పాలకులు తమకు దక్కని భూములను 22ఏ కింద నిషిద్ధ జాబితాలో చేర్చారు. అమ్ముకుందామని వెళ్లేసరికి హక్కుదారులు లబోదిబోమనే పరిస్థితి వచ్చింది. భూ సమస్యలను వంద శాతం పరిష్కరించి ప్రజలకు సవ్యంగా డాక్యుమెంట్లు ఇవ్వాల్సిన బాధ్యత కలెక్టర్లదే. జాయింట్ ఎల్‌పీఎం భూములపై ప్రతి జిల్లాలో ఒక జాయింట్ కలెక్టర్‌తో పరిశీలన చేయించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి. పెండింగ్‌లో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేద్దాం. రికార్డుల నవీకరణ నమోదైన చోటు నుంచే నేరుగా హక్కుదారుకు కొరియర్‌లో పంపాలి. తద్వారా రెండు మూడు దశలు తగ్గి ఆలస్యాన్ని నివారించవచ్చు. ఇళ్లకు సంబంధించి పొసెసన్ సర్టిఫికెట్లు త్వరగా అందించాలి. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ 'సమస్య ఏదైనప్పటికీ, -మిగతా 2లో

## బంగ్లాదేశ్‌కు వాజ్‌పేయి మాటలతో చురకలంటించిన శశి థరూర్

### బంగ్లాదేశ్ హింసపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఆందోళన

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 19)



బంగ్లాదేశ్‌లో చెలరేగుతున్న హింసాత్మక నిరసనలపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అల్లర్ల వల్ల సాధారణ బంగ్లాదేశీలకు భారత్ చేసే సాయం తగ్గిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి చెప్పిన "భౌగోళిక పరిస్థితులను మార్చుకోలేం" అనే సూక్తిని ఆయన గుర్తుచేశారు.హింస కారణంగా బంగ్లాదేశ్‌లోని రెండు భారత వీసా కేంద్రాలను మూసివేయాల్సి వచ్చిందని థరూర్ తెలిపారు. "భారత్‌కు రావాలనుకునే బంగ్లాదేశీలు వీసాలు సులభంగా రావడం లేదని ఇప్పటికే ఫిర్యాదు చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులు వారికి మన కేంద్ర ప్రభుత్వం సాయం చేయడాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయి" అని ఆయన అన్నారు. "వాజ్‌పేయి గారు పాకిస్థాన్ గురించి చెప్పినట్టుగా, మనం మన భౌగోళిక పరిస్థితులను మార్చుకోలేం. మాతో కలిసి పనిచేయడం వారు నేర్చుకోవాలి" అని థరూర్ హితవు పలికారు.ఇంక్విలాబ్ మంచ్ అనే సంస్థ ప్రతినిధి షరీఫ్ ఉస్మాన్ హాదీ మరణంతో బంగ్లాదేశ్‌లో తాజాగా అల్లర్లు చెలరేగాయి. గత శుక్రవారం ఢాకాలో ఎన్నికల ప్రచారం -మిగతా 2లో

## జగన్‌కు యువతపై ఇంత ద్వేషమా? మంత్రి లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 19)




ఐటీ పెట్టుబడులు, యువత ఉద్యోగాలపై వైకాపా కుట్ర చేస్తోందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్, సత్వా వంటి సంస్థలపై కోర్టులో వైకాపా పిల్ వేసిందన్నారు. తాజాగా రహేజా ఐటీ పార్కు పైనా పిల్ దాఖలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ పెట్టారు.

"ఈ ప్రాజెక్టులతో ఏపీ యువతకు లక్షకు పైగా ఉద్యోగాలు అందించే అవకాశముంది. యువత భవిష్యత్తుపై జగన్‌కు ఇంత ద్వేషమెందుకు? రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు, ఉద్యోగాలను అడ్డుకోవాలనే ఆలోచన సబబా?" అని లోకేశ్ నిలదీశారు.

## ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### హైదరాబాద్‌లో పీఎస్‌సీ చైర్మన్ల జాతీయ సదస్సును ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 19)

ప్రభుత్వ ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేసేటప్పుడు వారి నిజాయతీ, సమగ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉద్బోధించారు. ఈ రెండు లక్షణాలు అత్యంత కీలకమని, వీటి విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైన రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల (పీఎస్‌సీ) చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ఆమె ప్రారంభించి కీలక ప్రసంగం చేశారు.




ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, "అభ్యర్థులలో నైపుణ్యాలు లేదా సామర్థ్యాలు తక్కువగా ఉంటే, వాటిని శిక్షణ కార్యక్రమాలు, ఇతర వ్యూహాల ద్వారా మెరుగుపరచ వచ్చు. కానీ, సమగ్రత, నిజాయతీ లోపిస్తే మాత్రం పరిపాలనలో అధిగమించలేని పెను సవాళ్లు ఎదురవుతాయి. -మిగతా 2లో

## పరకామణి లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించండి హైకోర్టు కీలక ఆదేశాలు




(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 19)

తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి కానుకల లెక్కింపుపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించాలని తితిదేను ఆదేశించింది. ఏఐ, అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని -మిగతా 2లో

## వయనాడ్ అడవుల్లో దొరికే మూలికను వాడుతున్నాను మోదీ సహా ఎంపీలతో ప్రియాంక గాంధీ చర్చ

### సమావేశాలు ముగిసిన అనంతరం ఎంపీలకు స్పీకర్ తేనీటి విందు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 19)

వయనాడ్ అడవులలో లభించే ఒక మూలికను తాను వాడుతున్నానని, దానివల్ల తన అలర్జీ సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పీకర్ ఓం బిర్లా, పలువురు కేంద్ర మంత్రులతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. డిసెంబర్ 1న ప్రారంభమై 19 రోజుల పాటు సాగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వాడీవేడి చర్చలు, విపక్షాల ఆందోళనలతో హోరెత్తాయి. ఈ సమావేశాలు ముగిసిన అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంపీలకు తేనీటి విందు ఇచ్చారు.



ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, పలువురు అఖిలపక్ష ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక వయనాడ్ మూలికల గురించి మాట్లాడారు.ఆమె ఇంకా మాట్లాడుతూ, ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే వికసిత్ భారత్ గ్యారెంటీ -మిగతా 2లో

## వినియోగదారుల హక్కుల పై అవగాహన ర్యాలీ








(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 19)

స్థానిక అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 24న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వస్తు సేవల వినియోగ రక్షణ, ఉత్పాదక సమయం, నాణ్యత, గడువు, తూకాల్లో మోసాలు తదితర అంశాలపై చిత్ర లేఖన ప్లకార్డ్స్ చేతబట్టి నినాదాలిచ్చారు. పాఠశాలలో వినియోగదారుల హక్కులపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధురవాణి, వైస్ ప్రిన్సిపల్ శ్రావణ లక్ష్మి, ఉపాధ్యాయిని శారద, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నాలి మధుసూదన్ యాదవ్









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 19)

ఎన్సీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా నాలి మధుసూదన్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆపార్టీ జాతీయ నాయకులు మురళి మనోహర్ పాండ్య ఇచ్చిన నియామక పత్రాన్ని శుక్రవారం శామ్యూల్ అందజేశారు. ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రం వేదికగా జరిగిన కార్యక్రమంలో నూతనంగా నియమితులైన ఎన్సిపి పార్టీ రాష్ట అధ్యక్షుడు మధుసూదన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్సిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎన్డీయే పార్టీ భాగస్వామ్యంతో రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఎన్.సి.పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి శామ్యూల్ మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఇస్తున్న అభివృద్ధికర కార్యక్రమాలను జయప్రదం చేసేందుకు ఇకనుండి మధుసూదన్ యాదవ్ విస్తృతంగా పని చేయాలని కోరారు. రాష్ట్రంలో పార్టీ బలుపేతానికి ఎంతో కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన మధుసూదన్ యాదవ్ ను పలువురు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పెముల మోజీ, షేక్ సిద్ధాంభి, షేక్ మస్తాన్ వలి,పల్లెబోయిన మధు,పల్లి కోటేశ్వర రావు, పెముల ఉమారాణి, మద్దాలి శ్రీధర్, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర ఎన్సిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## భూముల లిటిగెంట్లపై పీడీ చట్టం

అధికారులు ముందు ఫిర్యాదుదారుతో మాట్లాడాలి. మా కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు పంపుతున్నా, కొందరు సరిగ్గా స్పందించడం లేదు. ప్రతి సోమవారం ఫిర్యాదులు తీసుకుంటున్నారే తప్ప, వాటిని పరిష్కరించకపోవడమే సమస్య' అని వ్యాఖ్యానించారు. రెవెన్యూలో గుర్తించిన సమస్యలు, వాటి పరిష్కారానికి చేస్తున్న ప్రయత్నాలపై ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ వివరించగా, సీఎం అభినందించారు. తక్కువ సమయంలో ప్రజంటేషన్ పూర్తి చేశారని ప్రశంసించారు.

## ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అందుకే నియామక ప్రక్రియలో చిత్తశుద్ధికి కమిషన్లు పెద్దపీట వేయాలి" అని అన్నారు. ప్రభుత్వ సేవకులుగా బాధ్యతలు చేపట్టాలనుకునే యువతకు సమాజంలోని అట్టడుగు వర్గాలు, బలహీన వర్గాల కోసం పనిచేయాలనే తపన ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

**మహిళల పట్ల సున్నితత్వం అవసరం**

ప్రభుత్వ పాలనలో మహిళల అవసరాలు, ఆకాంక్షల పట్ల సివిల్ సర్వెంట్లు మరింత సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. "పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అభ్యర్థులలో జెండర్ సెన్సిటైజేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ప్రభుత్వ పథకాలు, సేవలు మహిళలకు మరింత సమర్థవంతంగా చేరతాయి" అని ఆమె వివరించారు. నిష్పాక్షికత, కొనసాగింపు, స్థిరత్వం వంటి కీలక లక్షణాలను ప్రభుత్వ పాలనకు అందించేది 'శాశ్వత కార్యనిర్వాహక వర్గం' అని, ఈ వర్గాన్ని ఎంపిక చేసే బాధ్యత పీఎస్సీలదేనని ఆమె గుర్తుచేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ప్రజోపయోగ విధానాలు సక్రమంగా అమలు కావాలంటే ఈ అధికారుల సమగ్రత, సున్నితత్వం, సామర్థ్యం చాలా ముఖ్యమని తెలిపారు.

**'వికసిత భారత్' లక్ష్య సాధనలో కీలక పాత్ర**

మారుతున్న సాంకేతిక సవాళ్లను ముందుగానే ఊహించి, నియామక ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయడంపై కమిషన్లు దృష్టి సారించాలని రాష్ట్రపతి సూచించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా, విభిన్న సంస్కృతులకు నిలయంగా ఉన్న భారతదేశానికి అన్ని స్థాయిలలో సమర్థవంతమైన పరిపాలన వ్యవస్థలు అవసరమని ఆమె పేర్కొన్నారు. "త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా మనం పయనిస్తున్నాం. ఈ లక్ష్యాల సాధనలో పీఎస్సీలు ఎంపిక చేసే అధికారుల పాత్ర అత్యంత కీలకం" అని అన్నారు.ఈ సదస్సులో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, యూజీసీ చైర్మన్ వినీర్ జోషి తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది నిమిత్తం హైదరాబాద్ లో ఉండడం తెలిసిందే.

## పరకామణి లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించండి హైకోర్టు కీలక ఆదేశాలు

సూచించింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశల్లో సంస్కరణలు చేపట్టాలని.. తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేసింది.

హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపులో భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కానుకలను వర్గీకరించడంతో పాటు విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐని ఉపయోగించాలని సూచించింది. విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొంది. దీనిపై 8 వారాల్లోపు ముసాయిదా రూపొందించి సమర్పించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.

## గ్రీన్‌కార్డ్ లాటరీ ప్రోగ్రామ్‌ను నిలిపేసిన ట్రంప్.. కాల్పుల ఘటన ఎఫెక్ట్

మన దేశంలోకి ఎన్నటికీ అనుమతించకూడదు" అని రాసుకొచ్చారు. డైవర్సిటీ వీసా ప్రోగ్రామ్‌నే గ్రీన్‌కార్డ్ లాటరీ ప్రోగ్రామ్‌గా పిలుస్తుంటారు. ఇమిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్ కింద స్టేట్ డిపార్ట్‌మెంట్ ఈ డైవర్సిటీ వీసా ప్రోగ్రామ్ పనితీరును పర్యవేక్షిస్తుంది. దీనికింద ఏటా 55వేల వరకు గ్రీన్ కార్డులను అందుబాటులో ఉంచుతుంది. ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చే జనాభాలో భిన్న జాతీయులు ఉండేలా దీనిని జారీ చేస్తుంటారు. ఈ వీసా ద్వారానే పోర్చుగీస్ జాతీయుడైన నిందితుడు అమెరికాలోకి ప్రవేశించాడు.

## ఢిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన.. కేంద్ర మంత్రులతో భేటీ

ప్రాజెక్టులపై కేంద్ర-రాష్ట్ర సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జల్ జీవన్ మిషన్ అమలు కోసం రాష్ట్రానికి అదనంగా రూ. 1,000 కోట్లు కేటాయించాలని సీఎం కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ. 524.41 కోట్లు ఖర్చు చేశామని.. దీనికి సంబంధించిన కేంద్ర వాటా నిధులను కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం సమావేశమయ్యారు. పూర్వోదయ, సాస్కీ పథకాల ద్వారా ఏపీకి చేయూత ఇవ్వాలని కోరారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుకు చేయూత అందించాలని కోరారు. సీఎం వెంట కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు.

## బంగ్లాదేశ్‌కు వాజ్‌పేయి మాటలతో చురకలంటించిన శశి థరూర్

నిర్వహిస్తుండగా... బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు ఆయనపై కాల్పులు జరిపారు. తీవ్ర గాయాలతో సింగపూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి ఆయన మరణించారు.

భారత్‌కు, బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు హాదీ తీవ్ర విమర్శకుడిగా పేరుపొందారు. హసీనా అధికారం కోల్పోయిన తర్వాత ఏర్పడిన ఇంక్విలాబ్ మంచ్ సంస్థ, బంగ్లాదేశ్‌లో భారత్ ప్రభావానికి వ్యతిరేకంగా పలు నిరసనలు చేపట్టింది. ప్రస్తుతం షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ప్రస్తుత పరిస్థితిపై థరూర్ స్పందిస్తూ... ఈ మొత్తం పరిస్థితిని భారత ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని, ఢాకాలోని భారత హైకమిషన్ అధికారులు అక్కడి ప్రభుత్వంతో చర్చలు జరుపుతారని తెలిపారు.

## వయనాడ్ అడవుల్లో దొరికే మూలికను వాడుతున్నాను మోదీ సహా ఎంపీలతో ప్రియాంక గాంధీ చర్చ

పర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ-జీ రామ్ జీ) బిల్లును గురువారం అర్ధరాత్రి ఆమోదించిన విషయంపై అఖిలపక్ష ఎంపీలు ప్రధానితో చర్చించారు.

అర్ధరాత్రి చట్టాన్ని ఆమోదించడం ఆదర్శవంతంగా ఉండదని, కాబట్టి శీతాకాల సమావేశాలను పొడిగించి ఉండాల్సిందని ప్రధానమంత్రితో అన్నారు. అయితే ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తరుచూ నిరసనలు చేపట్టడం వల్ల పార్లమెంట్ సమావేశాల్లో అంతరాయాలు ఏర్పడ్డాయని, అరిచి అరిచి వారి గొంతులు అలసిపోవద్దని తాను కోరుకుంటున్నానని మోదీ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో అక్కడున్న వారంతా చిరునవ్వులు చిందించారు.

# రైతుల జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి









(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 19)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో శుక్రవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి వ్యవసాయ విధానాల్లో పెరటి తోటల పెంపకం పై సంబంధిత అధికారులతో ముందుగా చర్చించారు. ప్రస్తుతం రైతు సోదరులందరూ రసాయనక ఎరువులు ఎక్కువగా వాడటం మూలాన భూమితో పాటు, మన ఆరోగ్యాలు కూడా చెడిపోయి అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. పూర్వం వ్యవసాయదారులు ఎలా పంటలకు ప్రకృతి విలువలతో కూడిన ఎరువులను ఉపయోగిస్తున్నారో వాటిని వాడి ఆదాయంతో పాటు మన ఆరోగ్యాలు కాపాడుకోవాలన్నారు. సీజనల్‌గా పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి రైతు డిమాండ్‌తో కూడిన పంటలను సాగుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజన్ వ్యవసాయ ఉపసంచాలకులు నాయక్, మండల వ్యవసాయ అధికారిణి జోష్నాదేవి, మండల పశువైద్యాధికారిని నందన, మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, మార్కాపురం మార్కెట్ యార్డు ఛైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మండల మాజీ ఎంపీపీ పులివేముల ఏసుదాసు, మండల మాజీ జెడ్పిటిసి రావి భాషాపతిరెడ్డి, మండల సొసైటీ మాజీ అధ్యక్షులు టి వెలుగొండరెడ్డి, పి గోపినాథ్ చౌదరి, మేకల వెంకట్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మంద వెంకటరెడ్డి, కలుజువ్వలపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు మేకల అచ్చిరెడ్డి, నాగార్జునరెడ్డి, తానుగుండాల వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి, బాలయ్యయాదవ్, కార్యకర్తలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిసెంబర్ 19)

మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో మార్కాపురం జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముందుగా కేక్ కట్ చేసి పాస్టర్లకు అందించారు. అనంతరం పలువురు పాస్టర్లకు ఆయన బట్టలు పంపిణీ చేశారు.









షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## రాష్ట్ర గవర్నర్ నుంచి అవార్డు అందుకున్న కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 19)

శుక్రవారం ఉదయం లోక్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన సాయుధ దళాల పతాక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ నుంచి బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్ అవార్డును అందుకున్నారు. (తరువాయి 4లో...)

## ఒక కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీసుకురావడమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 19)

ఒక కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీసుకురావడమే లక్ష్యంతో పరిశ్రమల అభివృద్ధి విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాస్థాయి పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. పరిశ్రమలను ప్రోత్సహించడానికి ఓత్సాహికులకు వేగంగా అనుమతులు ఇచ్చేలా సింగిల్ డెస్క్ పోర్టల్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానంలో సింగిల్ డెస్క్ పోర్టల్ కు 5,110 దరఖాస్తులు వచ్చాయన్నారు. వివిధ శాఖల ద్వారా 4,931 దరఖాస్తులకు అనుమతులు వచ్చాయన్నారు. మరో 179 దరఖాస్తులు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధా నంపై నియోజకవర్గ, మండల స్థాయిలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమల అభివృద్ధి విధానంలో వివిధ పరిశ్రమలు స్థాపించిన వారు రాయితీలు పొందడానికి 238 దరఖాస్తులు వచ్చాయన్నారు. (తరువాయి 4లో...)

# యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి సుడిగాలి పర్యటన

### యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి సుడిగాలి పర్యటన

### ఘనస్వాగతం పలికిన గ్రామాల్లోని యువత

### స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

### పిలుపునిచ్చిన విగ్నేష్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 19)

తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్న దృఢమైన సంకల్పంతో విదేశాల్లో ఉన్నత చదువులు చదువుతున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు విగ్నేష్‌రెడ్డి, కందుల రామిరెడ్డి కుమారుడు రోహిత్‌రెడ్డిలు 2024 సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో వారి తండ్రి, పెదనాన (కందులనారాయణరెడ్డి) గెలుపు కోసం నియోజకవర్గంలో వారు చేసిన ప్రచారం స్టార్, క్యాంపెయినులుగా మంచి గుర్తింపు పొందిన విషయం పాఠకులకు విధితమే. అదే స్ఫూర్తితో టిడిపి నాయకులు రెట్టింపు ఉత్సాహంతో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించేందుకు, మండలంలోని తర్లుపాడు, చెన్నారెడ్డిపల్లి, నాగెళ్లముడుపు గ్రామాలలోని కూటమి యువనాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా యువ నాయకుడు కందుల విగ్నేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ముఖ్య నాయకులతో మమేకమై చిరునవ్వుతో అందరిని పలకరించాడు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పై, గ్రామాల్లోని నాయకుల పనితీరు పై ఆరా తీశాడు. అనంతరం యువనాయకుడు కందుల విగ్నేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభ్యున్నతికి గ్రామపంచాయతీలే కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కనుక రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ పంచాయతీలు అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే సరైన నాయకుడిని ఎన్నుకొని అతని గెలుపుకు అందరూ సమిష్టిగా గత సాధారణ ఎన్నికల్లో ఎలా పనిచేశరో అదే రెట్టింపు ఉత్సాహంతో ప్రతి ఒక్కరు కలిసి మెలిసి గ్రామ సర్పంచులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్త పై ఉందని ఆయన ఉద్బోధించారు. (తరువాయి 4లో...)







## వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 19)

వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని వేములకోట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదటిగా కొట్టాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించే మినీ గోకులాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి వ్యవసాయ విధానాల్లో పెరటి తోటల పెంపకం పై సంబంధిత అధికారులతో ముందుగా చర్చించారు. గత ఐదేళ్ల వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అన్ని విధాల దివాలా తీసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమల యజమానులను రాష్ట్రానికి రానివ్వకుండా మోకాలడ్డుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల విభజన జరిగిందన్నారు. అన్ని విధాల అభివృద్ధిలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం జిల్లాగా ప్రకటించడంలో వివక్షత చూపించారన్నారు. అప్పట్లో తాము ప్రతిపక్షంలోఉండి అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని జిల్లా సాధన కోసం సుమారు 63 రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు చేయడం జరిగిందన్నారు. ఆ సమయాలలో పోలీసులతో మమ్ములను దీక్షలు చేయకుండా లాటిలను ఉపయోగించి తమ పై అక్రమ కేసులు బనాయించి పోలీస్ స్టేషన్‌లలో బంధించడం జరిగిందన్నారు. అన్ని గ్రామాల్లోని ప్రజలు బాగా ఆలోచించి ఏ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడుతుంది, ఏ ప్రభుత్వం ఉపయోగ పడటం లేదని గమనించాలన్నారు. నారా చంద్రబాబునాయుడు పరిపాలనా విధానాన్ని చూసి వైసీపీ పార్టీ వారు జీర్ణించుకోలేక కోటి సంతకాల సేకరణ అనే నినాదంతో మెడికల్ కాలేజీల పై గ్రామ గ్రామాన తప్పెట్లు, మేళతాళాలతో ఊరేగుతున్నారన్నారు. అలాంటి వారికి మీరే తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కూటమి ప్రభుత్వం పై మీ ఆదరాభిమానాలు ఎల్లవేళలా ఉన్నట్లయితే రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతు సోదరులందరూ రసాయనక ఎరువులు ఎక్కువగా వాడటం మూలాన భూమితో పాటు, మన ఆరోగ్యాలు కూడా చెడిపోయి అనారోగ్యానికి గురవుతున్నారు. పూర్వం వ్యవసాయదారులు ఎలా పంటలకు ప్రకృతి విలువలతో కూడిన ఎరువులను ఉపయోగిస్తున్నారో వాటిని వాడి ఆదాయంతో పాటు మన ఆరోగ్యాలు (తరువాయి 4లో...)

## ఇదే స్ఫూర్తి, రెట్టింపు ఉత్సాహంతో ముమ్ముందు పని చేయండి

### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

### ఏబిసిడి అవార్డు గ్రహీతలను అభినందించిన జిల్లా ఎస్పీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 19)

కీలక కేసుల దర్యాప్తులో రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చిన స్ఫూర్తితో, రెట్టింపు ఉత్సాహంతో ముమ్ముందు కూడా పని చేయాలని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన జిల్లాలోని నాగులుప్పలపాడు మండలం, అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసును లోతుగా దర్యాప్తు చేసి, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిల అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపటం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి సమక్షంలో ఏబిసిడి అవార్డు ప్రధానం చేయటం జరిగింది. (తరువాయి 4లో...)

## గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం పై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### సేవల్లో వేగం, పారదర్శకత కోసం అంగన్వాడి మహిళలకు స్మార్ట్ ఫోన్లు

### సీఎం చంద్రబాబు నాయుడు పాలనలోనే అంగన్వాడీ కార్యకర్తలకు గౌరవం, ఆర్థిక భద్రత

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి, డిసెంబర్ 19)

గర్భిణులు, బాలింతలు,చిన్నారుల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, అందులో భాగంగా అంగన్ వాడీ వ్యవస్థలో ప్రభుత్వం స్మార్ట్ టెక్నాలజీని ప్రవేశపెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ ఐసీడీఎస్ సిబ్బందికి మంత్రి 5జీ స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవల్లో వేగం, పారదర్శకతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అందులో భాగంగా అంగన్ వాడీ సిబ్బందికి స్మార్ట్ ఫోన్లను అందించడం జరిగిందన్నారు. వీటి సహకారంతో పిల్లల పోషణ, తల్లుల ఆరోగ్య పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా

# వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం






కాపాడుకోవాలన్నారు. సీజనల్‌గా పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సంబంధిత అధికారులను రైతులు పండించే పంటల పై వారి సలహాల ప్రకారం ఎరువులను ఉపయోగించి లాభసాటిగా మారాలన్నారు. రైతు డీలా పడినట్లు అయితే దేశమే అన్ని విధాల నష్టపోతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందిస్తామన్నారు. ప్రతి రైతు డిమాండ్‌తో కూడిన పంటలను సాగు చేసుకోవాలన్నారు. వ్యవసాయ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అగ్రిటెక్లాంటి పరిస్థితి కల్పించిందన్నారు. రైతులు బాగుపడాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి విధానాలను అలవర్చుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం 13 వేల కోట్ల రూపాయలతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ పరిశ్రమలను 175 నియోజకవర్గాలలో ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతి పంటను సంబంధిత అధికారులతో నమోదు చేయించుకుని కరువుకాటకాలు సంబంధించినప్పుడు కేంద్రప్రభుత్వం నుండి ఫసల్ బీమా లాంటి పథకాల ద్వారా రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో సూపర్ హిట్ అయిందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటికి వెళ్లి ఏ ప్రభుత్వం మంచిదో మీరే బేరీజు వేసుకోవాలన్నారు. ప్రజా తీర్పుకు మించిన తీర్పు మరొకటి లేదన్నారు. అనంతరం పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన మార్కాపురం జిల్లాగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి గ్రామ మహిళలు, టిడిపి నాయకులు ఘనంగా క్షీరాభిషేకం చేశారు.

# ఏపీయుడబ్ల్యూజె ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 19)**

స్థానిక నరసరావుపేట రోడ్డులోని ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ వారి ఆధ్వర్యంలో గుంటూరు పట్టణంలోని లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యత్వం నమోదు చేసుకున్నటువంటి ప్రతి జర్నలిస్ట్ సోదరునికి ఫ్యామిలీ హెల్త్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ గౌరవ అధ్యక్షులు జగన్ అధ్యక్షులు భువన, కార్యదర్శి నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం 1957వ సంవత్సరంలో స్థాపించడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రతి జర్నలిస్ట్ సోదరునికి అండగా ఉండి వారి సంక్షేమం కోసం క ృషి చేయడం జరుగుతుందన్నారు. నేడు ప్రభుత్వ గుర్తింపు ఉన్నటువంటి జర్నలిస్టు సోదరులకు అక్రిడేషన్ కార్డు, హెల్త్ కార్డ్, ఇంటి స్థలాలు, ఫ్రీ బస్ పాసులు, రైల్వే పాసులు, వారి పిల్లలకు 50 శాతం రాయితీతో కూడిన విద్య ఇవన్నీ ఏపీ యు డబ్ల్యూ జె పోరాట ఫలితంగానే సాధించుకున్నవి అని తెలియజేశారు. అనంతరం లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు అందజేసినటువంటి హెల్త్ కార్డులను జర్నలిస్టులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పారెళ్ళ రమేష్, యార్లగడ్డ బుజ్జి ప్రధాన కార్యదర్శి సందు కోటేశ్వరరావు, ట్రెజరర్ అన్నా మల్లికార్జునరావు, సీనియర్ జర్నలిస్టులు యార్లగడ్డ ఆజాద్, లగడపాటి వెంకట్రావు, ప్రకాష్ , లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది, నియోజకవర్గంలోని జర్నలిస్ట్ సోదరులు పాల్గొన్నారు.

# ఒక కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీసుకురావడమే లక్ష్యం




పెట్టుబడి రాయితీ, వాణిజ్య పన్నుల రాయితీ, విద్యుత్ రాయితీ, వడ్డీ తిరిగి చెల్లింపుల రాయితీ విధానంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన జిల్లా కమిటీ 235 యూనిట్లకు రూ.9.34 కోట్లను రాయితీగా ఇవ్వాలని తీర్మానించి, ఆమోదించింది. ఆమేరకు మంజూరుపై ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నట్లు ప్రకటించింది. సుపరిపాలన వేగంగా కిందకు తీసుకు వెళ్లాలని దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలతో బాపట్ల జిల్లాలో రెండు భారీ పరిశ్రమలు స్థాపించడానికి ఒప్పందాలు కుదిరాయని కలెక్టర్ చెప్పారు. దీంతో బాపట్ల జిల్లా రూపు రేకులు మారనున్నాయని కలెక్టర్ చెప్పారు. గాజు ఉత్పత్తి పరిశ్రమ, సౌర విద్యుత్ పలకల ఉత్పత్తి పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు జరిగాయన్నారు. ఆ పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలుగా అనుమతుల మంజూరుకు, సహాయ సహకారాలు అందించాలని అధికారులకు సూచించారు. దీంతో బాపట్ల జిల్లా పర్యాటకారంగా అభివృద్ధి కానుందన్నారు. ఇందుకోసం ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలోని 84 కిలోమీటర్ల తీరం అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని, రూపొందించిన ప్రణాళికను రాష్ట్ర ముఖ్యమంత్రికి మంగళవారం నివేదించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం వై రామకృష్ణ, ఎల్ డి ఎం శివకృష్ణ, జిల్లాస్థాయి కమిటీలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం పై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

నిర్వహించేందుకు డిజిటల్ వ్యవస్థ దోహదపడుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 58,204 అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్ల పంపిణీకి రూ.75 కోట్లు ప్రభుత్వం వెచ్చించిందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే అంగన్వాడీ సిబ్బంది వేతనాలు పెరిగాయన్నారు. గతంతో పోలిస్తే అంగన్వాడీ కార్యకర్తలకు గౌరవం, ఆర్థిక భద్రత పెరిగిందన్నారు. రాష్ట్రంలో 5 వేల మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాల స్థాయికి అప్‌గ్రేడ్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు, భవనాలు, తాగునీరు, మరుగుదొడ్లు మెరుగుపర్చడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్వామి తెలిపారు.

# ఇదే స్ఫూర్తి, రెట్టింపు ఉత్సాహంతో ముమ్ముందు పని చేయండి


AWARD FOR BEST IN CRIME DETECTION

CID

This Certificate is Presented to

Sri V.Suryanaraya
Inspector of Police,
Social Media & Cyber Crimes.

is awarded the Consolation Prize in the Investigation and detection in Cr.No.249/2025 U/s 331(5), 103(1), 351(2) r/w 3(5) BNS of Ongole Taluka PS, for the Second Quarter - 2025.

19-12-2025
Date

(Harish Kumar Gupta, IPS)
Director General of Police
A.P., Mangalagiri.

కేసులో అత్యుత్తమ విధులు నిర్వహించిన పోలీసు అధికారుల నేతృత్వంలో చేపట్టిన సమగ్ర దర్యాప్తు ఫలితంగా ప్రకాశం జిల్లా పోలీసు శాఖకు ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, ప్రస్తుతం విజయనగరం జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఏ ఆర్ దామోదర్, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ యు సుధాకర్, ప్రస్తుత ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యస్ జగదీష్, డీటీసీ ఇన్స్పెక్టర్ వై పాండురంగారావు, గతంలో చీమకుర్తి ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన యం. సుబ్బారావు, సోషల్ మీడియా సెల్ ఇన్స్పెక్టర్ వి సూర్యనారాయణ, సంతనూతలపాడు ఎస్ఐ వి అజయ్ బాబు ఈ అవార్డును అందుకున్నారు. ఇలాంటి కేసులను సమర్థవంతంగా పరిష్కరించినప్పుడే ప్రజల్లో పోలీసు శాఖపై గౌరవం మరింత పెరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకొని, జిల్లా పోలీసులు భవిష్యత్తులో కూడా మరిన్ని కేసులను సమిష్టిగా, సమర్థవంతంగా ఛేదించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కీలక కేసుల దర్యాప్తుల్లో అత్యంత ప్రతిభ కనపరచడాన్ని గుర్తించి ప్రతిష్టాత్మకంగా ప్రతీ మూన్నెళ్లకు ఒకసారి ప్రకటించే ఏబిసిడి (అవార్డు ఫర్ బెస్ట్ క్రైం డిటెక్షన్) అవార్డు జిల్లాకు దక్కడం, అందునా రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం విశేషం. జిల్లా పోలీసు శాఖ సాధించిన ఈ ఘనత మరింత బాధ్యతతో ప్రజల భద్రత కోసం పనిచేయడానికి ప్రేరణగా నిలవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

## యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి సుడిగాలి పర్యటన

రిజర్వేషన్ ప్రకారం ఏ కులానికి సర్పంచ్, ఇతరత్రా పదవులు వచ్చిన ఐకమత్యంతో ఎలాంటి పొరపచ్చాలు లేకుండా సోదరభావంతో సంయుక్తంగా ఘన విజయం సాధించాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు తెలుగుదేశం ప్రభుత్వం పట్ల మంచి పరిపాలన చేస్తున్నారన్న భావన ఉందని, ఎవరు అధైర్యపడకూడదని విగ్నేష్‌రెడ్డి కూటమి శ్రేణులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఈర్ల వెంకటయ్య, జి సుబ్బయ్య, కే శ్రీనివాసులు, ఈర్ల పెద్ద కాశయ్య, వి రాజారామ్‌రెడ్డి, కే గంగాధర్‌రెడ్డి, వి వెంకటరెడ్డి, ఎస్‌కె మహబూబ్ బాషా, ఎస్‌కె చిన్న కాసింవలి, ఐటిడిపి నాయకుడు ఎం బెనర్జీ, చెన్నారెడ్డిపల్లి నాయకులు కుందూరు సత్యనారాయణ రెడ్డి, అరికట్ల వెంకటేశ్వరరెడ్డి, కోటపాటి వెంకటేశ్వర్‌రెడ్డి, ఈదర శ్రీనివాసరెడ్డి, నాగెళ్ళముడుపు గ్రామ నాయకులు టి కల్మారెడ్డి, డి పెద్దిరాజు, కే చిట్టిబాబు, జిరాయ్య, శాంతయ్య, బుడ్డయ్య, ఐటిడిపి నాయకుడు డి శ్యాం ప్రతాప్, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ నుంచి అవార్డు అందుకున్న కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న జరుపుకునే సాయుధ దళాల పతాక దినోత్సవం వారి శౌర్యం, విధి పట్ల అంకితభావం, అత్యున్నత స్థాయి నైపుణ్యానికి అభివందనం చేయడానికి సందర్భంగా బాపట్ల జిల్లాలో సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి గరిష్ట విరాళాలు సేకరించినందుకు ఈ అవార్డును కలెక్టర్ గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు.

# రామ్ నగర్‌లో అక్రమ కట్టడాలను, షాపులను నేల మట్టం చేసిన మునిసిపల్ అధికారులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 19)**

ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ నందు గ్రీన్ బెల్ట్ లో అనధికారికంగా ఉన్న దుకాణాలపై మున్సిపల్ సిబ్బంది కొరడా ఝుళిపించారు. గత కొంత కాలంగా గ్రీన్ బెల్ట్ నందు అనుమతులు లేకుండా ఉన్న దుకాణాలను జేసీబీల సహాయంతో సిబ్బంది తొలగించారు. గ్రీన్ బెల్ట్ పనులకు సహకరించాలని అక్కడ ఉన్న దుకాణదారులు మున్సిపల్ సిబ్బంది అనేక మార్లు కోరిన వారు అందుకు బిన్నంగా వ్యవహరిస్తూ ఉండడంతో నేటి ఉదయం అనధికార దుకాణాలపైన టౌన్ ప్లానింగ్ సిబ్బంది చర్యలకు ఉపక్రమించి వాటిని తొలగించారు. పోలీసులు సహాయంతో గ్రీన్ బెల్ట్ లోని దుకాణాలను నెల మట్టం చేశారు. దుకాణాల దారులు ఎదురు దాడికి దిగారు. సమస్య కోర్టులో ఉంటే తమ దుకాణాలను ఎలా తొలగిస్తారు అంటూ మున్సిపల్ సిబ్బందిపైన ఆగ్రహ వ్యక్తం చేశారు. 30 ఏళ్ల నుంచి ఇదే ప్రాంతంలో ఉన్న తమను ఎటువంటి నోటీస్ లేకుండా తొలగించడం ఏమిటని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇప్పటికే గ్రీన్ బెల్ట్ పనులు పూర్తి చేయాల్సి ఉండగా ఆ ప్రాంతంలో ఉన్న కొంత మందికి అనధికార దుకాణదారులు న్యాయ స్థానాన్ని ఆశ్రయించడంతో జాప్యం ఏర్పడింది.













# సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టేందుకే ఎన్‌ఆర్జిఎస్ పథకం నిర్వీర్యం

## ఉపాధి హామీ పథకం నిర్వీర్యంచేసేందుకు బిజెపి కుట్ర
## గ్రామీణ ఉపాధిని దక్కించుకునేందుకు ఐక్య ఉద్యమం తప్పదు
## బాపూజీ మార్కెట్ వద్ద ధర్నాలో సిపిఎం పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 19)

సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టెందుకే ఎన్‌ఆర్జిఎస్ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని సిపిఎం ధ్వజమెత్తింది. ఉపాధి హామీ పథకం నిర్వీర్యంచేసే కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ సిపిఎం జిల్లా కమిటీ నేత్రుత్వంలో శుక్రవారం ఒంగోలు బాపూజీ మార్కెట్ వద్ద ధర్నా చేపట్టారు. కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ వామపక్షపార్టీల ఉద్యమాల ఫలితంగా యుపిఎ ప్రభుత్వం 2005లో గ్రామీణ పేదలకు అందించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను మోడీ ప్రభుత్వం 'వికసిత్ భారత్ ఆజీవికా మిషన్' పేరుతో గ్రామీణ పేదల పొట్టలు కొట్టే చర్యలు చేపట్టినట్లు ధ్వజమెత్తారు. పేరు మార్పుతోపాటు విధానాల్లో జరుగుతున్న మార్పులు గ్రామీణ ప్రాంతాల వ్యవసాయ కూలీలకు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ అధికారం చేపట్టిన కొత్తలోనే ఈ పథకంపట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన వైనాన్ని గుర్తుచేస్తూ, పథకానికి వక్రభాష్యం పలుకుతున్నారని దునుమాడారు. కేవలం ఈ పథకం వ్యవసాయ కూలీలకు ఉపాధిమాత్రమే కాదని, ఈ పథకం అమలు కారణంగా దేశవ్యాప్తంగా సాగునీరు, తాగునీరు వనరులు అభివృద్ధి చెంది, వ్యవసాయం అభివృద్ధి చెందడం, అనుబంధ పరిశ్రమలు ఏర్పడటం తద్వారా దేశంలో పేద ప్రజల కొనుగోలు శక్తి పెరిగి సంపద సృష్టించిన వైనాన్ని ఈ సందర్భంగా మాబు విశ్లేషణ చేశారు. పథకం ద్వారా చెక్ డ్యామ్‌లు, చెరువులు కుంటలు అభివృద్ధి చెందిఎంతో మంది చిన్న, సన్నకారు రైతులు ప్రయోజనం పొందినట్లు గుర్తు చేశారు. కరువు పీడీత ప్రాంతాల్లో కూడా విస్తారంగా పంటలు సాగు ద్వారా ప్రయోజనం పొందడం, కూలీలకు ఉపాధి దక్కిన అంశాన్ని గుర్తు చేశారు. గ్రామీణ కూలీలకు పని కల్పించే చట్టాన్ని నిర్వీర్యం చేసి కేంద్రం పనిని నియంత్రించే చట్టం వల్ల పేద ప్రజలు ఉపాధి కోల్పోవడం ఖాయం అన్నారు. ఇప్పటి వరకు అమలులో వున్న నిబంధనలు ప్రకారం 10% నిధులు చెల్లించలేని రాష్ట్రాలు కేంద్రం నిర్దేశించిన 40% నిధులు ముందస్తుగా జమ చేసే పరిస్థితుల్లో ఉన్నాయా అని ప్రశ్నించారు. ఈ చర్యలు కారణంగా రాష్ట్రాలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని హెచ్చరించారు. ఈ పాటికే లక్షల కోట్లు అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ చర్యలపై నోరు మెదపక పోవడం వెనుక పేదల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఆగుపిస్తుందని వ్యాఖ్యానించారు. అంచలంచాలుగా ఈ పథకానికి ప్రతి ఏటా నిధుల్లో కోత విదిస్తున్న మోడీ నిధులు కార్పొరేట్లకు ఖర్చు చేసే కుట్రలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్టినట్లు దునుమాడారు. మహాత్మాగాంధిని హత్యగావించిన ఆర్ఎస్ఎస్ శక్తులు ఆయన స్వాతంత్ర ఉద్యమ చరితను కూడా రూపుమాపేందుకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చేకుట్ర గా విమర్శించారు. అంచలంచలుగా చరిత్రను వక్రీకరించే చర్యలు వేగవంతం చేస్తూ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే మోడీ విధానాలకు వ్యతిరేకంగాఐక్య ఉద్యమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా



కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్లకు సేవచేసే సంస్థగా మారినట్లు ఆరోపించారు. కేంద్రంతో పాటు రాష్ట్రాల్లో ఉన్న అధికారాలను ఉపయోగించుకుని రాజ్యాంగ విధ్వంసం సృష్టించడంతో పాటు మనువాదం అమలుకు తీవ్రంగా కృషి చేస్తుందని ధ్వజమెత్తారు. కార్మిక చట్టాలు, నేర చట్టాలు, సహకార చట్టాలను, మహిళా రక్షణ చట్టాలను పూర్తి స్థాయిలో మార్చి వేసి నిర్వీర్యం చేస్తున్నట్లు మండిపడ్డారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా మార్చి వేసినట్లు ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాలనే రాష్ట్రం మూడు రాజకీయ పార్టీలు అనుసరిస్తున్నట్లు దుయ్యబట్టారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామీణ వలసలు నిలువరించేందుకు, పేదలకు ఉపాధి కల్పించే లక్ష్యంగా యుపిఎ ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును నిర్వీర్యం చేసే చర్యలు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందబోయే లోపు ప్రజలు ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, పార్టీ సీనియర్ నాయకులు పమిడి వెంకటరావు మాట్లాడుతూ పేద ప్రజలకు నష్టం చేకూర్చే చట్టాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించకపోవడం విచారకరం అన్నారు. చట్టాలు ప్రజలకు మేలు చేకూర్చేలా ఉండాలే తప్ప నష్టం చేకూర్చేలా ఉండకూడదన్నారు. పార్లమెంట్, రాజ్యసభ పేర్లను సయితం మార్చడం అత్యంత హేయమైన చర్యగా పేర్కొన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేసే చట్టాలను ఉపసంహరించాలని వారు డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వి బాలకోటయ్య, కంకణాల రమాదేవి మాట్లాడుతూ ఉపాధి గ్యారెంటీ ఇచ్చిన పథకం మోడీ చర్యల కారణంగా గ్యారెంటీగా ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. తొలుత బాపూజీ మార్కెట్‌లో గాంధీ విగ్రహానికి పార్టీ కార్యదర్శి మాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు జాలా అంజయ్య, కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి కల్పన, ఉబ్బా ఆదిలక్ష్మి, బి రఘురామ్, కెజి మస్తాన్, నగర కార్యదర్శివర్గ సభ్యులు జి రమేష్, టి మహేష్, కొర్నెపాటి శ్రీనివాసరావు, నాయకులు ఎన్ వీరస్వామి, టి భక్త సింగ్‌రాజు, జి శేషయ్య, సిహెచ్ రాంబాబు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోవింద మాల దీక్షధారణతో ఒంగోలు నుండి తిరుమలకు మహా పాదయాత్ర

## అడుగడుగున మార్మోగిన గోవింద స్మరణలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 19)

శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వరస్వామి అనుగ్రహిత అమృత తుల్యమైన గోవింద దీక్ష మాలధారణ ఎందరో ఋషులు, చక్రవర్తులు, రాజులు స్వీకరించిన పురాతన పవిత్రమైన సంకల్పం. శ్రీకృష్ణదేవరాయలు కాలంలో గోవింద దీక్ష ప్రాచుర్యంలో వుండేదని, వేంకటేశ్వరస్వామి. దశాబ్దాల కాలం నుంచి గోవింద దీక్ష స్వీకరించి వైంకుఠ ఏకాదశి రోజున శ్రీవారికి ముడుపు కైంకర్యం చేయడం, ద్వాదశి రోజున దీక్ష విరమణ సాంప్రదాయంగా కొనసాగుతోంది. అదే సాంప్రదాయాన్ని గోవిందుని అనుగ్రహంతో గోవింద పాదయాత్ర బృందం కమిటీ గత 19 సంవత్సరముల నుండి ప్రతి సంవత్సరము శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దీక్షలో ఒంగోలులోని చెన్నకేశవస్వామి దేవస్థానం నుండి పాదయాత్రగా బయలుదేరి మార్గ మధ్యములో దేవస్థానములలో నిత్యము దూప, దీప నైవేద్యములు స్వామివారికి సమర్పించుకొనుచూ, భజనలు చేస్తూ, పాటలు పాడుకుంటూ, గోవింద నామాలు స్మరిస్తూ మరియు ప్రత్యేకముగా ఒక దేవస్థానము నందు మా గోవిందులందరము కలిసి భక్తులు సమక్షములో శ్రీ వేంకటేశ్వరస్వామి వారి "సుదర్శన హెూమం" నిర్వహించి ముక్కోటి ఏకాదశి పర్వదినాన స్వామి వారిని దర్శించుకుని స్వామి వారికి ముడుపులు చెల్లించుచున్నాము. స్వామి వారి సేవలో మా గోవింద పాదయాత్ర బృందం 5 మంది ప్రకాశం జిల్లా గోవిందులతో ప్రారంభమై ప్రస్తుతము గుంటూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లా కలపుకొని ప్రస్తుతము 120 మంది గోవిందులతో స్వామి వారి సేవ చేసుకొనుచున్నాము. ప్రతి సంవత్సరము మా గోవింద పాదయాత్ర బృందం "ముక్కోటి ఏకాదశి" పర్వదినానికి రెండు రోజుల ముందుగా వైకుంఠ క్యూ కాంప్లెక్సుకు చేరుకుని స్వామి వారిని కనులారా దర్శించుకుంటూ వైంకుఠ ఏకాదశి రోజున శ్రీవారికి ముడుపు కైంకర్యం చేసి, ద్వాదశి రోజున దీక్ష విరమణ చేస్తూ వస్తున్నామని తెలిపారు. యాత్ర చేసుకున్న గోవింద స్వాములకు , సప్తగిరి డ్రింకింగ్ వాటర్ ప్రొప్రైటర్ మద్దాలి సురేష్, మద్దాలి రాజేంద్ర, ఫ్రూట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గడ్డం ఆదినారాయణ, పాలపర్తి లక్ష్మీనారాయణ,గణేష్ (టైలర్), రవి, తదితరులు పాల్గొన్నారు







# గ్రామ సచివాలయ ఉద్యోగులు ప్రజా సమస్యలు తీర్చడంలో ముందుండాలి

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 19)

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మార్కాపురం పట్టణ పరిధిలో ఉన్న వార్డు సచివాలయ ఉద్యోగులతో శుక్రవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ప్రజా సమస్యలు తీర్చటంలో ముందుండాలన్నారు. ప్రజల్లో మీ పనితీరు పట్ల సంతృప్తి శాతం పెరగాలన్నారు. పాలన వ్యవస్థ మొత్తం కింది స్థాయిలో మీ చేతుల్లోనే ఉంటుందని, ప్రజలు ఏ పని మీద సచివాలయానికి వచ్చిన వెంటనే స్పందించి ప్రజల పని చేసి పెట్టాలన్నారు. సచివాలయ ఉద్యోగులు ఇంకా ఉన్నతంగా కష్టపడి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. ఇకనుంచి సచివాలయ ఉద్యోగుల పనితీరులో వేగం పెరగాలని, తద్వారా అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతానికి మంచి చేసిన వారమవు తామన్నారు. అందరం కలిసి ఇంకా కష్టపడి ప్రజా సమస్యలు తీర్చుడంలో ముందుండాలన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, అన్ని సచివాల యాల ఉద్యోగులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# కుళాయి పైప్‌లైన్ లేక ఇబ్బందులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 19)

ఉలవపాడు గ్రామ పంచాయితీ పరిధిలోని కొత్తూరు మసీద్ సెంటర్ నందు డిసెంబర్ ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి మసీదు ప్రక్కనే ఉన్న బజారుకు ఎంతో కాలం నుండి కుళాయి పైప్ లైన్ లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గురించి ఆ ఏరియా నాయకులు ప్రజలు ఎమ్మెల్యేకి వివరించగా వెనువెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి తక్షణమే పైప్ లైన్ సాంక్షన్ చేయించి పని మొదలు పెట్టినందుకు ఆ ప్రాంత ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మన ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు

# భూసార పరీక్షా ఫలితాల కార్డు పై అవగాహన





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిసెంబర్ 19)

మండలంలోని హనుమంతాపురం, లింగంగుంట్ల, కొండారెడ్డిపల్లి, హనుమంతునిపాడు గ్రామాల్లో భూసార పరీక్షా ఫలితాల కార్డుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించినారు. డిఆర్‌సి వ్యవసాధికారి వివి శేషమ్మ భూసార పరీక్షా ఫలితాల కార్డు మరియు నేల ఆరోగ్యం గురించి వివరించి వీటి ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, సేంద్రియ మరియు జీవన ఎరువుల ప్రాముఖ్యత, వాటి వాడకం, పంట అవశేషాలను కాల్చడం వలన కలిగే నష్టాలు గురించి వివరించారు. మండల వ్యవసాయధికారి వి రవికుమార్ వ్యవసాయ పథకాలు గురించి వివరించారు. అనంతరం నేల ఆరోగ్యం, భూసార పరీక్షా విధానం, ఫలితాల వివరణ, సమస్యాత్మక భూములను బాగు చేయుట, జీవన ఎరువుల గురించిన కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విఎఎ లు, రైతులు పాల్గొన్నారు.

## అమెరికా సుంకాల ప్రభావం, సహాయ చర్యలపై మాగుంట ప్రశ్న

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 19)**

దేశం, ఆంధ్రప్రదేశ్ లో అమెరికా అధిక సుంకాల ప్రభావం, జరిగిన నష్టం, నష్ట నివారణ చర్యలు, నూతన మార్కెట్లు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర పరిశ్రమల మంత్రి, జితిన్ ప్రసాద్ సమాధానమిస్తూ గత 2 సంవత్సరాలలో అమెరికా అధిక సుంకాలతో దేశం, ఆంధ్రప్రదేశ్‌లోని పరిశ్రమలు, వ్యాపారం, వ్యవసాయం, సముద్ర ఎగుమతులు తదితర రంగాలలో జరిగిన నష్టం, ఎగుమతులపై ప్రభుత్వం పర్యవేక్షణ కొనసాగించు చున్నదని, దేశంలో మొత్తంలో 2023 లో 279 బిలియన్ డాలర్లు, 2024 లో 284 బిలియన్ డాలర్లు, 2025 లో 292 బిలియన్ డాలర్లు దేశంలో మొత్తం ఎగుమతులు జరుగగా, సముద్ర ఉత్పత్తులు వరుసగా 5.22, 4.95 , 5.75 బిలియన్ డాలర్లు జరిగాయని, ఆంధ్రప్రదేశ్ నుండి 2023-24లో 19,760 మిలియన్ డాలర్లు, 2024-25లో 20.783 మిలియన్ డాలర్లు సరుకుల ఎగుమతులు జరిగాయని తెలిపారు. అమెరికా సుంకాల చర్యలపై ఉభయ ప్రయోజనకారియైన భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిధ్య ఒప్పందం అనుసరించి చర్చలు ప్రభుత్వం జరుపుతున్నదని, దాని ప్రభావం తగ్గింపుకు సమగ్ర బహుముఖ వ్యూహం రచించినదని, తక్షణ ఉపసమనం కొరకు అన్ని పరిశ్రమలకు సహాయక చర్యలు క్రింద, 2025-26 వరకు 2030-31 వరకు అన్ని రకాల ఎగుమతులు పెంపుకు రూ.25,060 కోట్లు, నూరు శాతం క్రెడిట్ గారెంటీ క్రింద రూ.20,000 కోట్లు మరియు సముద్ర ఉత్పత్తుల పెంపుకు రూ,21,274 కోట్లు ఆమోదించబడినదని తెలిపారు. రిజర్వు బ్యాంకు వారు నష్టపడిన ఎగుమతిదారులకు రుణ చెల్లింపులపై తాత్కాలిక నిషేధం కల్పించిందని తెలిపారు. అధిక సుంకాల ప్రభావంపై వుత్పత్తిదారులు, ఎగుమతిదారులు, ఎగుమతి కౌన్సిల్స్, పరిశ్రమల సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రభుత్వం చర్చలు జరుపుచున్నదని కేంద్ర మంత్రి తెలిపారు.

## మనుగడలో లేని బ్యాంక్ ఖాతాల నుంచి నగదును తిరిగి తీసుకోవడానికి ఆర్‌బిఐ అనుమతులు ఇచ్చింది

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 19)**

మనుగడలో లేని బ్యాంక్ ఖాతాల నుంచి నగదును తిరిగి తీసుకోవడానికి ఆర్‌బిఐ అనుమతులు ఇచ్చిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. మీ డబ్బు-మీ హక్కు పేరుతో యూనియన్ బ్యాంక్ రూపొందించిన గోడ పత్రాలను శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. బ్యాంకు ఖాతాలను పదేళ్లుగా వినియోగించకుండా నిలిపివేస్తే ఆ ఖాతాలలోని నగదు ఆర్.బి.ఐ ఖాతాలోకి వెళ్ళిపోతుందని కలెక్టర్ చెప్పారు. అలాంటి ఖాతాలలో నిల్వ ఉన్న నగదు బాపట్ల జిల్లాలో వ్యక్తిగత ఖాతాలకు చెందిన సొమ్ము రూ.29.87 కోట్లు కాగా, వివిధ సంస్థలకు చెందినవి రూ.2.50 కోట్లు ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన నగదు రూ.1.60 కోట్లు ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకులలో ఈ నగదు రూ.33 కోట్లకు చేరిందన్నారు. వీటిని పొందడానికి కేవైసీతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందిస్తే మీ ఖాతాలకు నగదు తిరిగి చేరుతాయన్నారు. జిల్లా ప్రజలు ఈ విషయాలను గమనించి, నిలిచిపోయిన ఖాతాల నుంచి మీ సొమ్మును తిరిగి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం శివకృష్ణ, పరిశ్రమల శాఖ మేనేజర్ రామకృష్ణ, డిఎల్‌డివో పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సుబ్బారావుకు సత్కారం




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 19)**

మండల కేంద్రమైన ఉలవపాడు పోలీస్ స్టేషన్‌కు ఇటీవల నూతనంగా ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన జి సుబ్బారావుని శుక్రవారం 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి

### ఎన్నికల హామీలను 18 నెలల్లోనే అమలు చేశాము
### రాజకీయాలకు అతీతంగా విద్యారంగంలో సంస్కరణలు
### నియోజకవర్గంలో విద్యార్థులకు ఉచితంగా 5,542 సైకిళ్ల పంపిణీ
### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్













**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిసెంబర్ 19)**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండలంలోని వైదన గ్రామంలో మంత్రి గొట్టిపాటి, సహచర మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామితో కలిసి శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా రూ.73 లక్షలతో ఆధునీకరించిన సాంఘిక, సంక్షేమ బాలుర వసతి గృహాన్ని మంత్రులిద్దరూ ప్రారంభించి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఆ తరువాత వైదన గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ సైడ్ కాలువలను ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడనూ ప్రారంభించారు. అదే గ్రామంలో దాతల సహకారంతో రూ.50 లక్షలతో నిర్మించిన ముస్లిం కమ్యూనిటీ హాలును ప్రజలకు అంకితం చేశారు. వైదన జిల్లా పరిషత్ పాఠశాలలో 199 మంది విద్యార్థులకు దాతల సహాయంతో ఉచితంగా సైకిళ్లను మంత్రులు గొట్టిపాటి, డోలా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చామని తెలిపారు. దూరం ఎక్కువగా ఉండే కారణంతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని, అద్దంకి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 5,542 మంది ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులకు దాతలు సేవా సంస్థ నిధులతో సైకిళ్లను ఉచితంగా అందించామని ఆయన తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేకుండా, రాజకీయ నాయకుల పేర్లు, పార్టీ గుర్తులు లేకుండా విద్యార్థులందరికీ యూనిఫార్మ్, బ్యాగులు, పుస్తకాలతో పాటు షూలు కూడా పంపిణీ చేశామన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా, ప్రతి పాఠశాలలోనూ మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. టీచర్ల కొరత తీర్చేందుకు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మెగా డిఎస్సీ ద్వారా ఒకేసారి 16,300 ఉపాధ్యాయ పోస్టులను కూటమి ప్రభుత్వంలో భర్తీ చేశామని వెల్లడించారు. పిల్లలు అందరూ కష్ట పడి చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని మంత్రి గొట్టిపాటి ఆకాంక్షించారు. అదే విధంగా వార్డెన్లు అందరూ విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని హితవు పలికారు. వైదనలో అంగన్ వాడీ సభ్యులకు మంత్రులు గొట్టిపాటి, డోలా 5జీ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ., సాంఘీక, సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ హాస్టల్స్ లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. పెన్షన్లు, ఉచిత బస్, రైతుకు ఆర్థిక సహాయం, పిల్లల చదువులకు చేయూత వంటివి ఎన్నో చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలోనూ రహదారులు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది రూపాయిల ప్రజాధనంతో నిర్మించిన రోడ్లను దమ్ము ట్రాక్టర్లతో తొక్కించేస్తున్నారని, దీనితో సంవత్సరానికే రోడ్లు ధ్వంసం అవుతున్నాయని మంత్రి గొట్టిపాటి అసహనం వ్యక్తం చేశారు. వాటికి రబ్బరు తొడుగులు వేసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధితో పాటు, ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన విధ్వంసం గురించి కూడా ప్రజలు ఆలోచించాలని మంత్రి గొట్టిపాటి కోరారు. కార్యక్రమంలో కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో మార్పును విరమింప చేసుకోకపోతే ఎన్డీఏ ప్రభుత్వ పతనం తప్పదు

### ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు
### కావాలని కోరుతుంటే మార్పు చేయడం ఏమిటి?
### ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు
### కేంద్రం చేస్తున్న కుట్రను తిప్పి కొట్టండి
### సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 19)**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు వ్యతిరేకంగా ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 10 వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రను తిప్పి కొట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ .చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం భగత్‌సింగ్ నగర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో ఉపాధి, మేటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుపిఎ ప్రభుత్వంపై ఆనాడు వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌళిక స్వభావం కేంద్ర ప్రభుత్వం మారుస్తున్నది. వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్ అండ్ అజీవిక మిషన్ (విబిజిరాంజి) పేరుతో ఉపాధిహామీ పథకానికి "రాంరాం" పలకనున్నది. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమే.

పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకే. ఉపాధి కార్డులను హేతుబద్ధీకరిస్తున్నామన్న పేరుతో పెద్ద సంఖ్యలో గ్రామీణ కుటుంబాలను మినహాయిస్తున్నారు. ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారు. వ్యవసాయ పనులు రద్దీగా ఉండే సమయాలలో 60 రోజుల ఉపాధిని నిలుపుదల చేయడం వలన అత్యంత అవసరమైన సమయాలలో గ్రామీణ కార్మికులకు పని నిరాకరించబడుతుంది. తద్వారా వారిని భూస్వాములపై ఆధారపడేలా చేయడం గర్హనీయం. యంజిఎన్‌ఆర్‌ఆజిఎగా ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానించడమే అన్నారు.ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందని అన్నారు. మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచుతారు.ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90% నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తారన్నారు. మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేలకోట్లు అదనపు భారం పడనుంది. మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని వారు కోరారు. డిసెంబర్ 22న జిల్లా కేంద్రాలలో వామపక్షాలు పిలుపిచ్చిన ఈ నిరసనల్లో కార్యకర్తలు, ప్రజలు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య ఏరియా కమిటీ సభ్యులు కే. బాబు , చంద్రపాల్, నారాయణ, శివరాం ఉపాధి హామీ పథకం మేటీలు చెన్నయ్య, పోలయ్య, దైవ దానం, రమణ, నరసింహా, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళలు, ఆడపిల్లల పై లైంగికదాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ










**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 19)**

రాష్ట్రంలో మహిళలు,ఆడపిల్లల పై లైంగికదాడులు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. శుక్రవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ లోని నర్సింగ్ హాస్టల్ ను, సఖివన్ స్టాప్ సెంటర్ ను, రామ్ నగర్ లోని గృహహింస నిరోధక చట్టం కేంద్రాన్ని, బాల సదనం కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళాకమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ఉందనే భరోసాను కల్పించాలని ఆమె చెప్పారు. రాష్ట్రంలో మహిళలు, ఆడపిల్ల లకు ఆశ్రయం కల్పించ డానికి సఖి వనస్టాప్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ , ప్రైవేటు కార్యాల యాల్లో పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక దాడులుజరగ కుండాఅవగాహన కల్పించాలని అధికారులకు చెప్పారు. కళాశాలలో, పాఠశాలలో బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగా హన కల్పించాలని ఆమె చెప్పారు. మహిళలకు లైంగిక వేధింపుల చట్టాల గురించి, ఫోక్సో చట్టాల గురించి అవగాహన కల్పించా లని ఆమె చెప్పారు. రాష్ట్రంలో లైంగిక వేధింపులు తగ్గించ డానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటు న్నాయని ఆమె చెప్పారు. లైంగిక వేధింపులకు గురైన మహిళలు నిర్భయం గా ముందుకు వచ్చి సమస్యను చెప్పుకో లేకపోతున్నారని ఆమె అన్నారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన ఇంటర్నల్ కంప్లైంట్ సెల్ కు తెలియజేయా లనిఆమె చెప్పారు. రిమ్స్ హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్న నర్సింగ్ హాస్టల్ లో 500మంది విద్యా ర్థులుఉండడానికి అసౌకర్యంగా ఉందని ప్రత్యేక భవనంలోకి మార్చాలని విద్యార్థు లు కోరన్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్లో అమలు జరుగుతున్న కార్యక్రమాల గురించి చైర్పర్సన్ అధికారుల ను అడిగితెలుసు కున్నారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో ఉన్న గృహహింస నిరోధక చట్టం కేంద్రాన్ని చైర్పర్సన్ పరిశీ లించారు. బాలసదనం కేంద్రంలో ఉన్న పిల్లలతో చైర్పర్సన్ ముచ్చ టించారు. బాల సదనం కేంద్రంలో పిల్లలతో సెమీ క్రిస్మస్ వేడుకల్లో చైర్పర్సన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళాసంక్షేమశాఖ అధికారి సువర్ణ, నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపల్ సుమిత్రా దేవి, దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ మూర్తి, మహిళాశిశు సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజ నిర్దేశకులుగా మారాలి

## సాంకేతికతతో దేశ ముఖచిత్రం మారుతుంది

ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల్లో విశ్రాంత సమాచార శాఖ కమిషనర్ హీరాలాల్ సమారియ









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 19)**

నేటి విద్యార్థులు భవిష్యత్తు సమాజానికి నిర్దేశకులుగా మారాలని రాష్ట్ర విశ్రాంత సమాచార శాఖ కమిషనర్ హీరాలాల్ సమారియా పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం ఒంగోలు పట్టణంలోని విష్ణుప్రియ కన్వెన్షన్ లో ఏబీవీపీ 44 రాష్ట్ర మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగించారు. సమారియ మాట్లాడుతూ దేశం సాంకేతిక పురోగతితో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచ దేశాలలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారతదేశానికి సొంతమైంది అని పేర్కొన్నారు. ఈ దేశంలో యువత చాలా శక్తివంతంగా, పెద్ద సంఖ్యలో ఉందని వారంతా తమ సాంకేతిక నైపుణ్యాలతో, దేశం పట్ల నిబద్ధతతో పనిచేయడం ద్వారా దేశ పురోగతికి సారథులు గా కావాలని ఆకాంక్షించారు. నేటి యుగంలో దేశంలోని మారుమూల పల్లెల్లో సహా అనేక ప్రాంతాల్లో సాంకేతిక విప్లవం కొనసాగుతుందన్నారు. విద్యార్థి పరిషత్ కార్యకర్తలుగా మీరంతా దేశం కోసం పరిశ్రమించాలని, ఆర్థిక పురోభివృద్ధిలో సమిధలుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ సహ సంఘటన కార్యదర్శి బాలకృష్ణ, స్వాగత సమితి అధ్యక్షులు రమణారెడ్డి, కార్యదర్శి హనుమంతరావు,ఎబీవీపీ రాష్ట్ర కార్యదర్శి గోపి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇన్చార్జ్ రావులపల్లి నాగేంద్ర యాదవ్ పాల్గున్నారు.

# ఆకాంక్షిత మండలంలో అభివృద్ధి పనులు బాగా జరుగుతున్నాయి

## కేంద్ర ప్రభారి అధికారి వి శ్రీనివాసరావు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 19)**

ఆకాంక్షిత మండలంలో అభివృద్ధి పనులు బాగా జరుగుతున్నాయని కేంద్ర ప్రభారి అధికారి వి శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం యాస్పిరేషనల్ బ్లాక్ కింద చేపట్టిన జిల్లాలోని యర్రగొండపాలెం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణకు నియమితులైన ప్రభారి అధికారి శ్రీనివాసరావు శుక్రవారం ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబుతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధికి ఆస్కారం ఉండి ప్రత్యేక దృష్టి సారిస్తే సాధించగలిగే అవకాశం ఉన్నట్లు గుర్తించిన ఆకాంక్షిత మండలంలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 39 అంశాలలో కొన్ని అంశాల్లో వంద శాతం లక్ష్యాలను సాధించారని, మిగిలిన అంశాలపై కూడా శ్రద్ధ చూపాలన్నారు. క్షేత్ర పర్యటనలో తన దృష్టికి వచ్చిన అంశాల గురించి వివరించారు. దీనిపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో లక్ష్యాల మేరకు పనిచేసినప్పటికీ సాంకేతిక సమస్యల వలన ఆ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయలేకపోయామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆకాంక్షిత మండలంలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించాలన్నారు. వచ్చే రెండు మూడు నెలల్లో పూర్తిస్థాయిలో లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ సుధాకర్ రెడ్డి, డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ పద్మశ్రీ, డిఆర్డిఎ పిడి నారాయణ, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఐటీడీఏ, ఐసిడిఎస్, అటవీ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 19)**

మండలంలోని చెన్నారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ముద్రించిన స్టడీ మెటీరియల్ చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో దాతలు శ్రీ సాధన డిగ్రీ కాలేజీ, సాధన జూనియర్ కాలేజీ విద్యార్థుల సహాయముతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు మెటీరియల్ బాగా చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించి చదువు చెప్పిన గురువులను గౌరవించి ఊరికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలు రాబట్టాలని కోరారు. ఆంగ్ల ఉపాధ్యాయులు పి. కోటి మోహన్ మాట్లాడుతూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం చాలా అభినందనీయమన్నారు. చదువులో వెనుకబడిన పిల్లలకు మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని అలాగే చదువులో రాణించే విద్యార్థులు మరింత ఎక్కువ మార్కులు సాధించేందుకు మెటీరియల్ లో వున్న మోడల్ పేపర్స్ దోహదపడతాయని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాగులూరి శ్రీకాంత్ ను ఘనంగా శాలువా తో సన్మానించడం జరిగింది. విద్యార్థులందరూ శ్రీకాంత్ని వారు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను తెలుసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి కోటి మోహన్, చంద్రశేఖర్రెడ్డి, రమేష్ బాబు, కిషోర్, హేమలత, యోగ టీచర్ బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.






# మార్కాపురం ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎన్ లక్ష్మా నాయక్







**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 19)**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్ శుక్రవారం ఉదయం మార్కాపురంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా వసతి గృహంలోని వంటగది, స్టోర్ రూమ్, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులతో ముఖాముఖి, అల్పాహారం చేసారు డీడీ. డిప్యూటీ డైరెక్టర్ విద్యార్థినులతో నేరుగా ముచ్చటించి, వారికి అందుతున్న వసతులపై ఆరా తీశారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతుందా? వైద్యులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారా? వసతి గృహంలో మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయి? అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు తమకు అందుతున్న సౌకర్యాల పట్ల హర్షం వ్యక్తం చేయగా, డిడి స్వయంగా విద్యార్థినులతో కలిసి అల్పాహారం తిని, భోజన నాణ్యతను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. 10వ తరగతి విద్యార్థినులకు '100 రోజుల ప్రణాళిక' పై మార్గదర్శనం వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో, పదో తరగతి విద్యార్థినులతో డిడి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. '100 రోజుల యాక్షన్ ప్లాన్' గురించి వివరిస్తూ, ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో చదివి, ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు, వసతి గృహానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులను ప్రోత్సహించారు.

### నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : సిబ్బందికి హెచ్చరిక

వసతి గృహ నిర్వహణలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా సహించేది లేదని వార్డెన్లను, సిబ్బందిని డిడి హెచ్చరించారు. విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి బి మహాలక్ష్మి, ఇతర హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్రం కుట్ర ఏకపక్షంగా చట్టాన్ని స్కీమ్‌గా మార్చారు

**చట్టంలో గాంధీ పేరు తొలగింపులో రాజకీయ కోణం**
**ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో బిజెపి పాలన**
**మార్చిన పథకం అమలయితే**
**గ్రామీణ ప్రాంత పేదలకు తప్పని తిప్పలు**
**చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి**
**22న కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**
**వామపక్ష నేతల పిలుపు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 19)**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ఏకపక్షంగా బిల్లును ఆమోదించిందని వామపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎంఎస్ సాయి మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం మార్పుపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 22వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. యూపీఏ -1 ప్రభుత్వ హయాంలో వామపక్ష పార్టీల ఒత్తిడి అప్పటి కాంగ్రెస్ పార్టీ దేశంలోని గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ కార్మికులకు, పేదలకు ఉపాధి హామీ ఇచ్చేలా ఈ పథకాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పథకం అమలు గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలు, పేదలకు వందరోజుల పని దక్కటంతో పాటుగా కొంత మెరుగైన జీవనాన్ని ఆరంభించారన్నారు. వలసలు కొంతమేర తగ్గాయి అన్నారు. ప్రజలలో కొనుగోలు శక్తి పెరిగింది అన్నారు. పిల్లలను కొంతమేర చదివించుకున్నారన్నారు. అయితే ఏంటి ఏ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు అనేక మార్లు ప్రయత్నాలు చేసిందన్నారు. ప్రజాగ్రహం మేరకు కొంత వెనక్కి తగ్గిందన్నారు. అయితే నేడు ఏకంగా చట్టం పేరు మారుస్తూ పార్లమెంటులో ప్రతిపక్షాల వాదనలు వినకుండా ఏకపక్షంగా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకుందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం 10%, కేంద్ర ప్రభుత్వం 90 శాతం పథకానికి నిధులు కేటాయించేది అన్నారు. ఏ ఏ ప్రాంతాలలో పనులు నిర్వహించాలో, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించేది అన్నారు. పనిలో జరుగుతున్న అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వమే ఆడిట్ నిర్వహించేది అన్నారు. మారిన ఆర్థిక భారాల కారణంగా 10% నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు ఇబ్బందులకు గురయ్యేదన్నారు. అయితే నేడు కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న జి రామ్ జి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులను ముందుగానే డిపాజిట్ చేయవలసి ఉంటుందన్నారు. మిగిలిన 60 శాతం నిధులను కేంద్రం భరిస్తుంది అన్నారు. అలాగే ఎక్కడ పని చేయాలి, ఏ ఏ పనులు చేయాలి, ఎవరెవరు ఆ పనులు చేయాలి, అనే నిర్ణయంతో పాటు ఆడిట్ కూడా కేంద్రమే నిర్వహిస్తుంది అన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం తనకున్న హక్కులను కోల్పోతుందన్నారు. 10% నిధులే కట్టలేని రాష్ట్ర ప్రభుత్వాలు, 40% డిపాజిట్ చేయాలంటే కష్టం అన్నారు. దీనివల్ల ఉపాధి హామీ పథకం నిర్వీర్యం అయ్యే పరిస్థితి నెలకొంటుంది అన్నారు. పేదలు తమ ఉపాధిని కోల్పోయి తిరిగి వలస పాట పెట్టాల్సిన పరిస్థితిలో నెలకొంటాయని పేర్కొన్నారు. అలాగే స్వతంత్ర ఉద్యమంలో ఎటువంటి చరిత్ర లేని బిజెపి, ఆర్ఎస్ఎస్ కను సన్నలలో చరిత్ర మార్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. దేశానికి స్వతంత్రం తెచ్చిన గాంధీ పేరు వినపడకుండా, కనపడకుండా చేయాలని కుట్ర పన్నుతుందన్నారు. అందుకే జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరు తొలగించిందన్నారు. దేవుళ్ళ పేరుతో పథకాలను అమలు చేస్తే ఎవరు విమర్శించరనే రాజకీయ కుట్రతో పథకంలో రాముడు పేరు చేర్చిందన్నారు. చట్టాన్ని స్కీమ్ పరిధిలోకి తీసుకువెళ్లిందన్నారు. దీంతో ఈ పథకం ఎప్పుడైనా తొలగించే అవకాశం ఉందన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలకు మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రైతులు పట్ల చిత్తశుద్ధి ఉంటే రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి ఆత్మహత్యలను నివారించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలన్నారు. నూతన విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈనెల 22న వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాలలో వ్యవసాయ కార్మికులు, రైతులు, పేదలు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, సిపిఐ సంతనూతలపాడు నియోజకవర్గ కార్యదర్శి నల్లూరి మురళి, తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 19)**

సంతనూతలపాడు మండలం ఒంగోలు నగరం పరిధిలో శుక్రవారం 38,39,40,41,43 డివిజన్‌లలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్, పైప్ లైన్ లకు రు.559.80 లక్షలతో పలు అభివృద్ధి పనులకు సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ముందుగా 39వ డివిజన్ సమతా నగర్ 4వ లైన్‌లో రూ.2 కోట్లతో నిర్మించే సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్, పైప్ లైన్ లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. వాటితో పాటు 38 డివిజన్ సమతా నగర్ వెంకటేశ్వర్లు స్వామి గుడి దగ్గర రూ.1 కోటి రూపాయలతో నిర్మించే సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్, పైప్ లైన్‌లకు, 40వ డివిజన్ ద్వారకా నగర్ 2వ లైన్‌లో రూ.1 కోటి రూపాయలతో నిర్మించే సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్, పైప్ లైన్‌లకు, 41వ డివిజన్ ఎన్టీఆర్ కళక్షేత్రం దగ్గర రూ.103.16 లక్షలతో నిర్మించే సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్, పైప్ లైన్‌లకు, 43వ డివిజన్ విరాట్ నగర్‌లో రూ.56.64 లక్షలతో నిర్మించే సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్, పైప్ లైన్‌లకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, నగర కమీషనర్ వెంకటేశ్వర్లు, డివిజన్‌ల కార్పొరేటర్‌లు, మండల అధ్యక్షులు, డివిజన్స్ అధ్యక్షులు, మండల నాయకులు, డివిజన్‌ల నాయకులు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చౌడమ్మ తల్లి దేవస్థానం ఆక్రమణ పై విచారణ చేపట్టిన స్థానిక తాసిల్దార్ వాసు





**(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, డిసెంబర్ 19)**

చౌడమ్మ తల్లి దేవస్థానం స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తుల పై చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ వాసు తెలిపారు. శుక్రవారం సదరు దేవస్థానాన్ని పరిశీలించి చుట్టుపక్కల ఉన్న అక్రమ కట్టడాలను తొలగించటానికి పర్యవేక్షించి త్వరలో తీసివేస్తామని తెలిపారు. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ విచారణలో మాజీ సర్పంచ్ సోము చౌదరి, రెడ్డి కసునూరి, మౌలాలి పాల్గొని తహశీల్దార్‌కు అభినందనలు తెలిపారు.

## మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ ను సత్కరించిన బోను దుర్గ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 19)**

ఒంగోలు పర్యటనలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం రామ్ నగర్ లోని బాల సదనంలో పిల్లలతో సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొనడానికి ఒంగోలు వచ్చిన రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజకి టిడిపి నాయకురాలు బోను దుర్గ ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆమెను శాలువాతో సత్కరించి పూల బొకే అందించి అభినందనలు తెలిపారు.



# వైకాపా హయాంలో పశ్చిమ ప్రాంత అభివృద్ధి శూన్యం

**ప్రభుత్వ పథకాలకు జగన్ పేరు ఎందుకు పెట్టారు**
**జిల్లా ప్రదాత చంద్రన్న పేరు పెడితే విమర్శలెందుకు**









**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 19)**

వైకాపా ప్రభుత్వ హయాంలో పశ్చిమ ప్రాంత అభివృద్ధి శూన్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం జిల్లాను ప్రకటించడం పట్ల మార్కాపురం పురపాలక సంఘంలోని 28వ వార్డ్‌లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా కాలంలో పశ్చిమ ప్రాంతానికి వరగబెట్టిందేమీ లేదన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన వైకాపా పూర్తి చేయకుండానే అంకితం చేశామంటూ మోసం చేశారన్నారు. వైకాపా హయాంలో 29 ప్రభుత్వ పథకాలకు జగన్ పేరు పెట్టి అమలు చేశారని, అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రాంత వెనుకబాటును గుర్తించి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రన్న పేరును మార్కాపురం జిల్లాకు పెడితే తప్పేంటని ప్రశ్నించారు. జీవించి ఉన్న జగన్ పేరు పెట్టినప్పుడు, చంద్రన్న పేరుకు అభ్యంతరం ఏంటని విమర్శించారు. మార్కాపురం జిల్లా ప్రకటనతో పశ్చిమ ప్రాంతంలో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు అన్నారు. టిడిపి తీసుకున్న నిర్ణయాన్ని ఓరవలేకనే విమర్శలు చేస్తున్నారనారు. త్వరలోనే చంద్రన్న మార్కాపురం జిల్లాను అభివృద్ధి పదంలో నడుపుతామన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైకాపా హయాములో రాష్ట్రము దివాలా తీసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుంద అన్నారు. ఓట్లు దండుకొని వైకాపా ప్రభుత్వం మార్కాపురం జిల్లా ఇవ్వకుండా వివక్షత చూపిందని, ఎన్నికలు ఇచ్చిన వాగ్దాన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు మార్కాపురం జిల్లాను ప్రకటించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా చంద్రబాబు నిలిచిపోయారన్నారు. దోచుకోవడం దాచుకోవడం మినహా రాష్ట్ర అభివృద్ధి కోసం వైకాపా చేసింది శూన్యమన్నారు. వెలుగొండ ప్రాజెక్టును కూడా త్వరలో పూర్తిచేసి పశ్చిమ ప్రకాశాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. చెప్పిన మాటకు కట్టుబడి నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. తన హయాంలో జిల్లా రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రజా మద్దతుతో పశ్చిమ ప్రాంత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు ప్రతి కార్యకర్తకు తోడుగా నిలుస్తానని, పేద ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తానని స్పష్టం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి పూల వర్షంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి వార్డు ప్రజలు పూలమాల వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com